
మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం | 22 నవంబర్ 2023 | పేజీలు:10



## రహస్యంగా ఓటింగ్ చేపట్టాలిః కలెక్టర్



**సూర్యాపేట నవంబర్ 21 మనంప్రతినిధిః** త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వద్దులు, దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి నిబద్ధతతో ఒక్కొక్క ఓటర్‌ను కలిసి రహస్యంగా ఓటింగ్ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. మంగళవారం జిల్లా క లెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు డా. కౌశిగన్, బాలకిషన్ ముండా, అధనపు కలెక్టర్ ప్రియాం లతో కలసి పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లాలోని సూర్యాపేట 5, కోదాడ 10, తుంగతుర్తి 7, హుజుర్‌నగర్ 13 మొత్తం 35 బృంధాలను నియమించామని తెలిపారు. ఈ బృంధాలు రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పని చేయడం జరుగుతుందని పేర్కోన్నారు. బిఎల్‌ఓలు, సెల్ ఫోన్‌ల ద్వారా ఓటర్ సమాచారం అందించాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రాలలో వాస్తవంగా ఎలా జరుగుతుందో, పోస్టల్ బ్యాలెట్ కూడా అలాగే రహస్యంగా చేపట్టాలని సూచించారు. 1008 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. కమిటీలో పిఓ, ఎపిఓ, విడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్‌లు పోలింగ్ ఏజెంట్ అలాగే జందోబ స్తుకు పోలీసులు ఉంటారని తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో 23, 24, 25 తేదీలలో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, కమిటీ బృంధాలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# సూర్యాపేట దశదిశ మార్చిన వీరుడు జగదీష్‌రెడ్డి

- కొట్లాడి నిధులను తెచ్చి అభివృద్ధిలో నియోజకవర్గం ప్రథమస్థానం
- కాళేశ్వరం, మూసి జలాలతో 2.15 లక్షల ఎకరాల సాగువిస్తీర్ణం
- దళితబంధు తరహాలోనే బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే గిరిజనబంధు
- ఉపాధికల్పన, సంక్షేమం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నపేట సెగ్మెంట్
- హ్యాట్రిక్ విజయం గుంటకండ్లకు అందిస్తే ఉన్నతమైన స్థానంలోనే కొనసాగుతాడు
- కాంగ్రెస్, బిజెపిలకు ఓట్లు వేస్తే మురుగుకాల్వలో వేసినట్లే
- మెడికల్ కాలేజ్, ఐటి హబ్‌లు పేటకు తలమానికం
- రాష్ట్ర వ్యాప్తంగా ఆటోవాలలకు ఫిట్‌నెస్, పర్మిట్‌లను తీసివేస్తాం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12 అసెంబ్లీ స్థానాలలో గులాబి జెండా ఎగుతుంది
- ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వద సభలో.... ముఖ్యమంత్రి కేసిఆర్



**సూర్యాపేట నవంబర్ 21 మనం ప్రతినిధిః** సూర్యాపేట నియోజకవర్గం దశ... దిశను మార్చిన వీరుడు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డినే అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం ఎనికల ప్రచారంలోభాగంగా జిల్లాకేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కేసిఆర్ మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకముందు 60 సంవత్సరాల పాలనలో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గోసపడడారని, తాను స్వయంగా పాదయాత్ర చేసి ఇక్కడి ప్రజల ఇబ్బందులను



## ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్

**నల్లగొండ నవంబర్ 21(మనం ప్రతినిధి):** ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రెసిడెంట్ అధికారులదే అని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణం లోని కె..పి కె జూనియర్ కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్ లు ఇప్పటికే పంపిణీ చేశామని, అందాయా అని అధికారులను అడిగారు. ఎన్నికలలో నిర్వహించవలసిన విధులు గురించి మూడు విడతలుగా శిక్షణా



కార్యక్రమాలు నిర్వహించి మాస్టర్ ట్రైనర్ లచే అవగాహన కలిగించినట్లు తెలిపారు.నవంబర్ 30వ తేదీన జరగబోయే పోలింగ్ కు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన చేసినట్లు ఆయన వివరించారు. పి. ఓ., ఏ.పి. ఓ.లు,పోలింగ్ సిబ్బంది నవంబర్ 29 వ తేదీన ఉదయం 8 గంటలకల్లా మీకు కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని రిపోర్ట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఆ నియోజకవర్గంలో

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ,ప్రతిజ్ఞ

- రాష్ట్రంలో అత్యధిక ఓటింగ్ జిల్లాలో నమోదు కావాలి
- ర్యాలీ ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్

2లో

## అధికారంలోకి వస్తాం ... 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌ను ఓడించాలి
- స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా
- ఎంపీ, ఎమ్మేల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్21,మనంన్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన 100రోజులలో ప్రజలకిచ్చిన 6గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఎంపీ, ఎమ్మేల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన మాజీ గ్రంథాలయ చైర్మన్, స్వతంత్ర ఎమ్మేల్యే అభ్యర్థి పిన్నని సంపత్‌కుమార్ తన అనుచరులతో కలిసి మంగళవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో

c m y k

## ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

(మొదటి పేజి తరువాయి)

మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ వివరాలు తెలుసుకొని, సంబంధిత సెక్టార్ అధికారికి సంప్రదించాలని ఆయన తెలిపారు. సెక్టార్ అధికారుల సూచనల మేరకు నిర్ణీత కౌంటర్ నుండి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఎన్నికల సామాగ్రిని తీసుకోవాలన్నారు. ఎన్నికల సామాగ్రిని తీసుకున్న తర్వాత చెక్ లిస్ట్ ప్రకారం తప్పనిసరిగా చెక్ చేసుకోవాలన్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈవీఎం మిషన్ల సీల్ ట్యాగ్స్, వివి పాట్ ల పేపర్లోడు, అడ్రస్ ట్యాగ్స్, మొదలగునవి కచ్చితంగా ఉన్నాయా లేవా అని నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ రిటర్నింగ్ అధికారి రవి, శిక్షణా నోడల్ అధికారి రాజ్ కుమార్, తహశీల్దార్ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పరమేశ్ తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగానికి పెసిలి టేషన్ సెంటర్ ను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్ట కె.పి.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సిబ్బంది కి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పెసిలి టేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ విధులు నిర్వహించనున్న పి. ఓ., ఏ.పి. ఓ.లు, ఓ.పి. ఓ.లకు ఫాం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నవంబర్21,22,25 తేదీ లలో, శిక్షణా కార్యక్రమం సందర్భంగా ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఆరు నియోజక వర్గాలకు అరు బాక్స్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించనున్న పి. ఓ., ఏ.పి. ఓ.లకు శిక్షణా సందర్భంగా నవంబర్ 21,22 తేదీ లలో, ఓ పి. ఓ.లు నవంబర్ 25 న,వేర్ జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఈ నెల 26,27 తేదీలలో నల్గొండ పట్టణం కె.పి.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కు వినియోగిచు కోవాలని అన్నారు.

## అధికారంలోకి వస్తాం ... 6గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన పిన్నని సంపత్, వారి అనుచరులకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తన హయాంలో రోల్‌మోడల్‌గా గుర్తింపు తెచ్చానని 50కోట్ల రూపాయలతో మట్టపల్లి కృష్ణానదిపై ఆంధ్రా, తెలంగాణను కలుపుతూ వంతెనను నిర్మించడంతో పాటు నియోజకవర్గ పరిధిలోనే అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఎత్తిపోతల నిర్మాణాలు, మున్సిపాలిటీల అభివద్ధి, గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టానన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారని ఈ బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను ప్రజలు వ్యతిరేఖిస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమలలో స్థానిక యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ప్రతి మండలంలో మోడల్ మోడ్రన్ గ్రంధాలయాలు ఏర్పాటు చేస్తానని, నిరుద్యోగ యువతియువకుల కోరిక మేరకు నియోజకవర్గ కేంద్రంలో విశాలమైన క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నన, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ సుంకరి శివరాం, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్‌కువమార్, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రి బాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, కారెంగుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు జైలు, గల్లా వెంకటేశ్వర్లు, కోలపూడి యోహాన్, ఇట్టిమల్ల బెంజిమెన్, మేళ్ళచెర్వు ముక్కంటి, కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరికలు....** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వైఎస్ఆర్‌టీపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మర్రి యశోధరెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, తమ్మిశెట్టి గిరి వారి అనుచరులు 23,24వ వార్డులకు చెందిన 100కుటుంబాలు మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు యడ్ల విజయ్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

# సూర్యాపేట దశదిశ మార్చిన వీరుడు జగదీష్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)


స్వయంగా చూసి చలించిపోయానని, రాష్ట్రం ఏర్పాటు అయి తెచ్చుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాల ంలో సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసు కోవడమే కాకుండా మెడికల్ కళాశాల, ఐటి హబ్‌లు పేటకే తలమానికంగా నిలిచాయన్నారు. రూ. 7.5 వేలకోట్ల నిధులు తెచ్చి అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత జగదీష్‌రెడ్డిదేనని, ముఖ్యంగా సద్దల చెరువు మీని ట్యాంక్ బండ్, పుల్లరెడ్డి, నల్లచెరువుల పునరుద్ధికరణ, కులమతం, జాతి లేకుండా అన్ని రెసిడేన్షియల్ పాఠశాలలను తీసుకొచ్చామని, గ్రామ పట్టణాలలో గతంతో పోలిస్తే ఇప్పుడేలా శుభ్రంగా ఉన్నాయో ప్రజలే ఆలోచించాలని, మనిషి మరణిస్తే పుడ్చడానికి జాగలేని తరుణంలో నేడు ప్రతి గ్రామపట్టణాలలో అన్ని వసతులతో స్మశాన వాటికలు ఏర్పాటు చేసింది నిజంకాదా అని, ఇవన్ని చూసిన ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక పోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తరహాలోనే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజన బంధును ప్రవేశ పెడతామని ప్రకటించారు. తలసరి ఆదాయంలో రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్వయంగా తెలంగాణలో వ్యవసాయ క్షేత్రాలలోని మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తే ఈ ప్రకటనను అడ్డుకున్నది ఒక్క తెలంగాణ రాష్టమేనని గుర్తుచేశారు. లేకుంటే రైతుల నెత్తిలో రూ. 25వేల కోట్ల విద్యుత్ భారం పడేదని, కాళేశ్వర జలాలు, మూసి ప్రాజెక్ట్ పునరుద్దరికరణతో సూర్యాపేట నియోజకవర్గంలోనే 2. 15 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగి రాష్ట్ర



స్థాయిలో ప్రథమంగా నిలించిందని అన్నారు. దీంతో అన్నదాతలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని అన్నారు. రైతుబంధు అమలు చేస్తుంటే ఎంపి ఉత్తమ్‌కూమార్‌రెడ్డి పంట పెట్టుబడి సాయం దండగ అని ఎద్దేవా చేశారని, అలాంటి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మంత్రి జగదీష్‌రెడ్డిని మూడవసారి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి సంక్షేమ ఫలాలను దృష్టిలో పెట్టుకుని భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని ఆకాంక్షించారు. మూడవసారి కూడా జగదీష్‌రెడ్డిని సెగ్మెంట్ ప్రజలు ఉన్నత స్థానంలో చూస్తారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గ స్థానాలలో గులాబి జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో టాక్సీ కార్మికులకు ఫిట్‌నెస్ రూ. 700, పర్మిట్ రూ. 500లను తీసివేస్తామని హామి ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అలాంటి పార్టీని తరిమివేయాలని, కాంగ్రెస్ పార్టీ పగటివేషగాళ్లలా ప్రజల ముందుకు వస్తున్నారని, తెలంగాణ హస్తం పార్టీ చేసిన ద్రోహం జనం మర్చిపోలేదని అన్నారు. ప్రారిశ్రామికవాడ, టూరిస్ట్ సర్కిల్, డ్రైపోర్డ్‌లను ఏర్పాటును మంత్రి జగదీష్‌రెడ్డి కోరుతున్నారని, తప్పకుండా వీటన్నింటిని అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యడు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ తక్కేళ్లపల్లి రవీందర్‌రావు, గోరేటి వెంకన్న, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నాయకులు గండూరి ప్రకాశ్, డా. రామ్మూర్తి, ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీను, వెంకటనారాయణగౌడ్, వైవి, తదితరులు పాల్గోన్నారు.



## ఎన్నికల ఏర్పాట్లపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి



**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ రోజు అత్యవసర సేవల కింద విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. వెబ్ క్యాస్టింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, నోడల్ అధికారులు సునంద, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ,ప్రతిజ్ఞ

**- రాష్ట్రంలో అత్యధిక ఓటింగ్ జిల్లాలో నమోదు కావాలి**

**- ర్యాలీ ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి.కర్ణన్**




**నల్గొండ నవంబర్21 ( మనం ప్రతినిధి)** ఒటు వేయడం ఎంత ముఖ్యమో దాన్ని సరైన విధంగా వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ అన్నారు. స్వీప్ కార్యక్రమం లో బాగంగా మంగళవారం జిల్లా యంత్రాంగం,జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నల్లగొండ లో ఎథికల్ ఓటింగ్ పై ఓటరు అవగాహన ర్యాలీ, ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఉదయం ఏనేమిదన్నర గంటలకు నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిత్య జాతీయ గీతాలాపనలో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.. పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవటు కళాశాలల విద్యార్థులు, సామాజిక సేవావిభాగం తరపున యువతతో ఓటు హక్కు వినియోగించుకోవాలి, నిజాయితీగా ఓటు వేయాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం జిల్లా పరిషత్ సిఈవొ ప్రేమ్ కరణ్ రెడ్డి అద్యక్షతన క్లాక్ టవర్ సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు జనగణమన ఉత్సవ సమితి వారి సహకారంతో పట్టణంలోని 12కేంద్రాలలో ఏకకాలంలో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యం మనకు ఇచ్చిన హక్కు ఓటు, దాన్ని అమ్ముకుంటే మిమ్మల్ని మీరు అమ్ముకున్నట్లేనని అన్నారు.నా ఒక్క ఓటుతో ఏమవుతుంది అనుకోకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. మన ఓటుతోనే మార్పు సాధ్యమవుతుందిని, మన ఒక్క ఓటు తోనే అభ్యర్థులు , ప్రభుత్వాల భవిష్యత్తు తారుమారు చేయవచ్చని అన్నారు. అనంతరం జనగణమన ఉత్సవసమితి అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కర్నాటి విజయ్ కుమార్, కొలనుపాక రవికుమార్ మాట్లాడుతూ. ఓటు విలువ, ఓటు హక్కు వినియోగంపై మాట్లాడుతూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా రాష్ట్రంలోనే అత్యధిక ఓటింగ్ శాతం నల్లగొండ జిల్లా నుంచి ఓటర్ నమోదు శాతం చేయాలని అన్నారు.అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి కాళిందిని ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.సి. ఈ., ఓ స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కె.వి. రమణా చారి,డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కోటేశ్వర రావు, జిల్లా విద్యాశాఖాదికారి బిక్షపతి, కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర రావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారుల పాల్గొన్నారు.

# సారు......కారు......మళ్లీ రావాలి కేసీఆర్ సర్కార్

## ఇదే నా నినాదం .........గాదరి కిశోర్‌కుమార్

## 24గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా......కేవలం 3గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా

## తుంగతుర్తిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



**తుంగతుర్తి, నవంబర్21(మనం న్యూస్)ః** గత 15ఏళ్లలో ఏనాడు ప్రజలు, రైతాంగం కరెంటు కష్టాలు చూడలేదని మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలనో ప్రజలు తేల్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం, సంగెం, దేవునిగుట్ట తండ గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కోలాట బృందాలు, డప్పు చప్పులతో ఎమ్మెల్యే ప్రజలు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు ప్రస్తుతం గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలు బేరేజ్ వేసుకోవాలని సాగు, తాగునీరు గ్రామాల్లో సీసీ రోడ్లు మంచినీటి ట్యాంక్‌లు అన్ని రకాల మౌళిక వసతులు సమకూర్చుమన్నారు. 24గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాలా......కేవలం 3గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్‌ఎస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ మాజీ ఛైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, ఎంపీపీ కవితరాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు రామకృష్ణారెడ్డిలతో పాటు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం



**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. మంగళవారం నాడు కలెక్టరేటు మీటింగ్ హాలులో భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ ఆఫీసర్లకు ఈవిఎం యంత్రాలపై, కమీషనింగ్ చేసే విధానంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుండి సెక్టార్ ఆఫీసర్లకు క్వాసి జుడిషియల్ పవర్స్ వర్తిస్తాయని, సెక్టార్ ఆఫీసర్లకు జిపిఎస్ తో కూడిన వాహన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 23 న కమీషనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కమీషనింగ్ లో బ్యాలెట్ పేపర్ ను అమర్చడం, ఓటింగ్ ప్రక్రియను పరిశీలించుకోవడం జరుగుతుందని తెలిపారు. సెక్టార్ ఆఫీసర్లు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి.......అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## ప్రచారంలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న




**జాజిరెడ్డిగూడెం, నవంబర్21(మనం న్యూస్)ః** తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచార కమిటి ఛైర్మన్ తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి, అర్వపల్లి, పడమటితండా, కాసర్లపహాడ్, కొమ్మాల, కోడూర్, నాణ్యతండా, లోయపల్లి, సూర్యానాయక్ తండా, లోయపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను అమలు చేస్తామన్నారు. ఈఎన్నికల్లో అవినితి బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. అర్వపల్లి గ్రామానికి చెందిన మాజీ ముసి ఛైర్మన్ అల్వాల వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, అన్నెపర్తి జ్ఞానసుందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యాక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, రాంబాబు, మహారాజు, సైదులు, సర్పంచ్ గుయ్యాని బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలి: వట్టె



**సూర్యాపేట టౌన్ నవంబర్ 21 మనం న్యూస్ః** సూర్యాపేట నియోజకవర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, వారు పడుతున్న బాధల నుండి విముక్తి పొందాలని శ్రీ రాజ శ్యామల మాతంగేశ్వరి అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం గాంధీ నగర్‌లోని స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి గోపూజ, గురు ప్రార్థన, మహ సంకల్పం, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, ఆచార్యాది రుత్విగ్వరణం, యాగశాల సంస్కారం, సహస్ర మోదక గణపతి హోమం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, ధరావత్ నీలాబాయిలింగానాయక్, అన్నెపర్తి రాజేశ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువకులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్లాలి



**నడిగూడెం, నవంబర్21(మనం న్యూస్)ః** ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగులను రెచ్చగొట్టి 1200మంది నిరుద్యోగుల విద్యార్థుల మరణాలకు కారణమై వచ్చిన రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఉపాధి లేక ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబానికి పదవులు ఇచ్చుకొని బంగారు కుటుంబగా చేసుకున్నారని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిమల్ల సురేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఇచ్చిన హామీలను కొత్త నాటకాలు తెరలేపుతు బీసీ బంధు, దళితబంధు, మైనార్టీ బంధులంటు ఎన్నికలకు వస్తున్నారని ఉద్యోగాలను అమ్ముకొని నిరుద్యోగుల జీవితాలను నశనం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు మహేష్, మేలుగురి నాగరాజు, కాసాని శివకృష్ణ, మండవ నర్సయ్య, బానాల సతీష్, మహేష్, సందీప్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి

## – సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ




**హుజూర్‌నగర్,నవంబర్21,మనంన్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉండే మీ బిడ్డగా నన్ను ఆశీర్వధించి గెలిపించాలని సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అమరవరం, శ్రీనివాస్‌పురం, లింగగిరి, గోపాలపురం బూరుగడ్డ, కరక్కయాలగూడెం, మర్రిగూడెం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాధ పార్టీని, ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్న పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సీపీఎం అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామాల్లో అంతర్గాత రహదారులు, పట్టణాల్లో రింగ్‌రోడ్డులు, మహిళల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇండ్లు లేని వారికి ఇంటిస్థలం, గహనిర్మాణంకు ఆర్థిక సాయం అందేలా పోరాడాతా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు టీ. జ్యోతి, సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు మల్లు నాగార్జున్‌రెడ్డి, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, కొప్పుల రజిత, నర్సింహారావు, సైదమ్మ, శేఖర్, మండల కార్యదర్శి పోషన బోయిన హుస్సేన్ పాల్గొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన బీఆర్‌ఎస్ నాయకులు



**నడిగూడెం, నవంబర్21(మనం న్యూస్)ః** బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలో మానవ జీవాన విధానంలో ప్రకృతి పత్ర అనే అంశం మీద జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన నడిగూడెం గ్రామ బాలికాల ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ నజ్మీన్‌ను ఘనంగా శాలువాలతో సత్కరించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నడిగూడెం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మండల టీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, వార్డు సభ్యులు మేకల గంగరాజు, ముస్లిం నాయకులు షేక్ జలీల్, అక్మద్, ఖలీల్, జానిమియా, గౌస్, వెంకటేష్, వీరభాబు, రామారావు, వీరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం



**మర్రిగూడ,(నవంబర్ 21)మనం న్యూస్:** మండలంలోని రాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు కారింగ్ నరసింహ ఎంపీటీసీ వెన్నమనేని శోభ రవీందర్రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్ పగిళ్ల వెంకటేష్, హరీష్, నాగార్జున, బండి హనుమంతు, వడ్డే విజయ్ రావుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ప్రచారం



**చిట్యాల, నవంబర్ 21(మనం న్యూస్ ):** చిట్యాల మండలం గుండ్రంపల్లి లో నకిరేకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ఎంపీపీ కొలను సునీత వెంకటేశం గౌడ్ ప్రచారం నిర్వహించారు. చిరుమర్తి లింగయ్య ను గెలిపిస్తే నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల మహిళా అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖ, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి వాజిద్, నమ్ముల అనిల్, చెరుకుపల్లి పార్వతమ్మసాయిలు, బొడిగ రవీందర్, పగిళ్ల సతీష్, మహేశ్వర్, పంతంగి ప్రణయ్, పంతంగి వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం గెలుపు కొరకు దోషలు వేస్తూ ప్రచారం



**చిట్యాల, నవంబర్ 21(మనం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో గడపగడపకు ఓటర్లను కలుస్తూ చిరు వ్యాపారస్తులను కలుస్తూ వేముల వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేయవలసిందిగా అభ్యర్థిస్తూ ఇడ్లీ బండి పై దోశ వేస్తున్న పోకల దేవదాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నల్గొండ. ఈ కార్యక్రమంలో చేపూరి యాదయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎద్దుల పురి కృష్ణ, రెమిడాల మధు, ముప్పా ముత్తిరెడ్డి, మన్నెం సైదులు, సాగర్ల గోవర్ధన్ ,దామనూరి సైదులు, చోల్లేటి శ్రీకాంత్,వీరయ్య, జిట్ట చంద్రకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం



**మునుగోడు నవంబర్ 21(మనం న్యూస్).** మునుగోడు మండలంలోని రావి గూడెం గ్రామంలో బిజెపి నాయకులు మంగళవారం రోజున వాడ వాడ తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు ప్రజలకు బిజెపి మేనిఫెస్టో గురించి తెలిపారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పువ్వు గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గుర్రం నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు వరుకుప్పల విజయ్, గుర్రం కృష్ణ, గుర్రం లింగయ్య, గుర్రం మల్లేష్, గుర్రం సైదులు, ఓడిగ స్వామి, మాదుగుల చంటి, దోటి సాయి, రాపోల్ నరేష్, ఎంపల్ల స్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



**మునుగోడు నవంబర్ 21(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని ఎలగలగూడెం గ్రామ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ ఎస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు. పాల్వాయి స్రవంతి సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసేవారిని ఎన్నుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ కు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో జాయిన్ అయినవారు. డొంకల నరసింహ, ఈదులకంటి శంకర్, డొంకల శేఖర్, తీర్పారి నాగరాజు, తీర్పు శ్రీశైలం, లింగస్వామి, దాం నాగరాజు, పరమేష్, లింగయ్య, నరసింహ, ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి, మేకల శ్రీనివాస్ రెడ్డి, మండల మండల సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, ఉదయ్ యాదవ్, పాల్వాయి వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సురిగి రవి, వార్డ్ మెంబర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించిన ఘనత బీఆర్ఎస్ దే

- గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు, పోడు భూములకు పట్టాలు ఇచ్చాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- తండాలలో ఎమ్మెల్యే సైదిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన గిరిజనులు



**పాలకీడు,నవంబర్21,(మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించిన ఘనత బీఆర్ఎస్ దే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పాలకీడు మండల పరిధిలోని శూన్యపహడ్, జాన్‌పహడ్ దర్గా, రావిపహడ్, మహంకాళిగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి పర్యటించిన ప్రతి గ్రామం , తండాల్లో ప్రజలు తండోపతండాలుగా పాల్గొని కోలాట నృత్యాలతో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. రమణనాయక్, కాసోజు శంకరమ్మ, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ధరావత్ నవీన్‌నాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయిబ్రహ్మణుల మద్దతు ఎమ్మెల్యే సైదిరెడ్డికే.... హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నాయిబ్రహ్మణుల మద్దతు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డికి ప్రకటించి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డిని శాలువ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనగారిన బీసీ కులాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. నాయిబ్రహ్మణులకు ఉచితంగా 250యూనిట్ల విద్యుత్, మోడ్రన్ సెలూన్‌లు ఏర్పాటు చేశామన్నారు. బీసీ బంధు ద్వారా ఎంతో నాయిబ్రహ్మణులకు అవకాశం కల్పించామన్నారు. సంపూర్ణ మద్దతు ప్రకటించిన నాయిబ్రహ్మణులకు ఎమ్మెల్యే సైదిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు సుతారి శ్రీనివాస్, శిల్ప శ్రీను, సర్పంచ్ అద్దంకి సైదేశ్వర్‌రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు, ప్రచారం నిర్వహించిన కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి

**చిట్యాల, నవంబర్ 21(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డ్ కు చెందిన చేగురి సైదులు, జిట్ట సైదులు, పాల సైదులు, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎద్దులపూరి కృష్ణ, రేముడాల లింగస్వామి, సాగర్ల గోవర్ధన్, జిట్టా చంద్రకాంత్, జిట్టా శేఖర్, వల్లపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9%ః% 10వ వార్డ్ ముత్యాలమ్మ గూడెం లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని. ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో కోనేటి కృష్ణ, ఏర్పుల పరమేష్, జిట్టా చంద్రకాంత్, ఎస్.కె ఇబ్రహీం, బొబ్బల రామ్ రెడ్డి, ఏళ్ల మల్లేష్, కొసనపు అశోక్, సాగర్ల గోవర్ధన్, మన్యం సైదులు, కొసనం మహేష్, పాల శివ, కుక్కల దిలీప్ టిల్లు, ఎస్ కే జావిద్, సిపిఐ నాయకులు ఎస్కే షరీఫ్, సల్ల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదు

### యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మనీమదే పరమేష్ రాజ్

**నల్గొండ -నవంబర్ 21( మనం న్యూస్)**నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే అర్హత టిఆర్ఎస్ నాయకులకు లేదని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మనిమాదే పరమేష్ రాజ్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముత్యం లాంటి కోమటిరెడ్డినీ గెలిపించుకునేందుకు నలగొండ ప్రజలు సిద్ధంగా ఉన్నారు.రాయి ఏదో రత్నం ఏదో ఆలోచించండి అన్న సీఎం వ్యాఖ్యలను ఉద్దేశించి రత్నం లాంటి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని దూరం చేసుకున్నారని నల్గొండ నియోజకవర్గం ప్రజలు బాధ పడుతున్నారు. రాయి అయినటువంటి కంచర్లను సాగానంపడానికి డిసైడ్ అయ్యారు.మెడికల్ కాలేజీ లో 121 పోస్టులను 3 లక్షల నుండి 10 లక్షల వరకు అమ్ముకున్న దౌర్భాగ్య %ఎశ్రీఖ% కంచర్ల అని అన్నారు. కంచర్ల గల్లీ నాయకులు కాబట్టి నల్గొండ లో ఉంటాడు. కోమటి రెడ్డి బ్రదర్స్ కి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అభిమానులు ఉన్నారు.ఈ ఎన్నికలతో జాండు బామ్ రెడ్డి రాజకీయ భవిష్యత్ సమాధి కాబోతుంది. ఇదే సత్యం ఇదే వాస్తవం.నాయకుడు అనేవాడు కష్టాలను తీర్చేవాడు, కన్నీళ్లను తుడిచేవాడు కానీ కన్నీరు కార్చేవాడు కాదు అని అన్నారు.ఎన్నికల తరువాత కోమటిరెడ్డి బ్రదర్స్ ని ప్రజలు తరిమికొట్టడం కాదు. ఈ ఎన్నికల లో జాండు బామ్ రెడ్డిని నల్గొండ ప్రజలు, బిఆర్స్ పార్టీని యావత్తు తెలంగాణ ప్రజానీకం తరమడం ఖాయం అని మనిమద్దె పరమేష్ రాజ్ అన్నారు.

## గాదరి కిషోర్ కుమార్ కే మా మాదిగల మద్దతు

### వరిగడ్డి చందు మాదిగ



**మనం మోత్కూర్:** త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో తుంగతుర్తి నియోజకవర్గం మాదిగలంతా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గాదరి కిషోర్ కి మద్దతుగా నిలబడి గెలిపిస్తామని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మోత్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన టిఎంఆర్ పేస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ మాదిగల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ను మరోసారి గెలిపించుకునే బాధ్యత నియోజకవర్గ మాదిగలంతా తీసుకుంటామని దళిత బంధు పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఆయనను మేము మాదిగలంతా గుండెలో పెట్టుకొని కాపాడుకుంటామని తెలిపారు. అదేవిధంగా పేరుకు మాదిగ అని చెప్పి ఎప్పుడూ మాదిగల అభ్యున్నతిని కోరుకొని మందుల సామేలును మరియు వర్గీకరణ పేరుతో మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తప్పక గుణపాఠం చెప్పి వారిని ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. మాదిగలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా కడుపులో పెట్టుకొని కాపాడుకున్న గాదరి కిషోర్ మూడోసారి గెలిచి తుంగతుర్తి నియోజకవర్గం అంతా అధిక శాతం లో ఉన్న మాదిగల అందరికీ దళిత బంధు కేటాయిస్తా అని ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో చెప్పించడంలోని ఆయన చిత్తశుద్ధి మన పట్ల ఆయనకు ఉన్న అంకితభావం మాకు అర్థమైందని ప్రతి మాదిగ తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కూరెళ్ళ రాజశేఖర్ మాదిగ, కూరెళ్ళ గంగులు మాదిగ, కూరెళ్ళ నరసింహ మాదిగ, మెంట ఎల్లయ్య మాదిగ, మాదిగ, వడ్డేపల్లి ఐలయ్య మాదిగ కొమ్ము సైదులు మాదిగ చుక్క యాదయ్య మాదిగ గొర్రెల పెంటయ్య మాదిగ కోరల నరసింహ మాదిగ కూరల యాదగిరి మాదిగ బూసిపాక నాగరాజు మాదిగ శీను బిక్షపతి సురేష్ స్వామి నరసింహ అవినాష్ రాజు మహేష్ శ్రీను సైదులు సునీలు రాజు ప్రవీణు వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగులకు శ్రీ ఆర్కే హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం



**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** సమాజాన్ని రక్షించే ఉన్నతమైన డిపార్ట్మెంట్ పోలీసు వ్యవస్థ అటువంటి పోలీసు వారిని కూడా అనారోగ్యం నుండి కాపాడే వ్యక్తి వైద్యుడు. బోనగిరి టౌన్ సీఐ ఆధ్వర్యంలో టౌన్ పోలీస్ శాఖ సిబ్బందికి శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజకుమార్ మరియు డాక్టర్ చావా ఆశ్లేష ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 70 మంది పోలీస్ ఉద్యోగులకు బీపీ షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ సిబ్బందికి బిపి, షుగర్, థైరాయిడ్, వంటి దీర్ఘకాలిక సమస్యలు రాకుండా తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు మరియు వ్యాధి యొక్క లక్షణాలు గురించి క్లుప్తంగా డాక్టర్ వివరించారు. అదేవిధంగా వ్యాధి నిర్ధారణ తర్వాత తీసుకొని వలసిన జాగ్రత్తలను కూడా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ చావ పృథ్వీతేజ్ మరియు హాస్పిటల్ పాల్గొన్నారు.

## మందుల సామేల్ గెలుపుకై కాంగ్రెస్ పార్టీలో చేరిన కాశవాడ కాలనీవాసులు



**మనం మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ గెలుపుకై మంగళవారం కాశవారిగూడెం కాలనీ వాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు మరియు 2వ వార్డు చెందిన మైనార్టీలు 68 కుటుంబాలు స్వచ్ఛందంగా మాజీ మార్కెట్ చైర్మన్ వల్లంబట్ల పూర్ణచంద్రరావు మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ నాయకులు .మహమ్మద్ అలీ, కాజాబాయ్, ఆయాజ్, సమీర్, బాబర్, మరియు యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారుపోతుల,జంగా వెంకట్ నర్సు, వాసం ప్రసాద్ కొనతం సత్తయ్య పిట్టల బాలయ్య కాశమేని మహేందర్, బుంగపట్ల యాకయ్య మూల నరసింహ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ పాల్గొన్నారు

## రైతు సంక్షేమం బిఆర్ఎస్ ప్రభుత్వం తోటే సాధ్యం మర్ల చంద్రారెడ్డి



**త్రిపురారం నవంబర్ 21మనం న్యూస్:** రైతు సంక్షేమం బిఆర్ఎస్ తోనే సాధ్యమని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం త్రిపురారం మండలం సత్యనారాయణపురం గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి నాగార్జునసాగర్ బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ అఖండ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి కి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం బిఆర్ఎస్ తోటే సాధ్యమని రైతులకు రైతుబంధు రైతు బీమా అందిస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి వెంకన్న, ఉపసర్పంచ్ గోగుల వెంకన్న, నాయకులు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం,బాల సైదులు, లింగయ్య, గణేష్, నాగిల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పార్థివదేహాలకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్



**హాలియా:**అనుముల మండలం, చింతగూడెం గ్రామంలో కూరాకుల సైదయ్య, కాకునూరి రామయ్య గార్లు మరణించడం వలన వారి నివాసాలకు వెళ్లి పార్థివదేహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన నాగార్జునసాగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ గారులి.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కుంటిగొర్ల పాపయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు కదిర కొండల్, మండల ఆర్గనైజ్ సెక్రటరీ కాట్నం యాదగిరి గౌడ్, ఆవుల వెంకటయ్య, ఆవుల సైదయ్య, వడ్డెగోని వెంకన్న, కూరాకుల రాజు, కూరాకుల దేవేందర్, కూరాకుల నరసింహ, కూరాకుల శ్రీనివాస్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: భాజపా అభ్యర్థి లాలు నాయక్

**చింతపల్లి నవంబర్ 21 (మనం న్యూస్):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేయంతృత్వ పరిపాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని భాజపా దేవరకొండ నియోజకవర్గం అభ్యర్థి కేతావత్ లాలూ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వర నగర్ (మాల్) లో మంగళవారం భారీ ఎత్తులో రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని యువకులు మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి గజమాలతో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గుత్తేదారులు మాత్రం లబ్ధి పొందారు తప్ప ప్రజలు అయోమయంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి దేవరకొండ ఖిల్లపై భాజపా జెండా



ఎగరవేయుటకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, పోలేపల్లి సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి సర్పంచి బొడ్డు శ్రీనివాస్, భాజపా సీనియర్ నాయకులు దావా శ్రీనివాస్, కుకడపు. రామకృష్ణా, ముడిగ వెంకటయ్య యాదవ్, సందపట్ల రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, గొట్టే పర్వతాలు , గోవిందరాజు, పల్లపు శ్రీనివాస్, పోలగోని బాలరాజ్, కేశగోనీ బాల్ జంగయ్య గౌడ్, కుంచారపు క్రాంతి రెడ్డి, శ్రీరాములు, కళ్యాణ్ నాయక్, మహేందర్ రెడ్డి,కడారి శివ యాదవ్ వినీత్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వరనగర్ (మాల్)లో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం



**చింతపల్లి నవంబర్2 1(మనం న్యూస్):** సిపిఐ, తెదేపా బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్)లో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో ఈసారి కెసిఆర్ కు ఓటు వేస్తే గ్రామాలలో ఉండే భూములన్నీ కబ్జాలు చేసి ప్రజలను అయోమయ స్థితిలో తీసుకెళ్లే ప్రయత్నం ఉంటుందన్నారు. కుటుంబ పరిపాలనకు చరమగీతం వాడాల్సిన సమయం ఆసన్నమైందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజహర్ అలిబెగ్, జగదీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, ఇమ్రాన్, రహీమ్, కడారి జంగయ్య, సురిగీ వెంకటయ్య, అల్వాల జంగయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముడిగ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడకంటి శివ, మొగుతాల మహేష్, పాలకుర్ల రాజు, వార్డు సభ్యుడు బాణాల దయాకర్, స్వామి, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక గోపూజ

**కోదాడ, నవంబర్ 21(మనం న్యూస్ ):** గోపాష్టమి పర్వ దినం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని తమ్మర బండపాలెం గ్రామంలో జాఖోటియా జన ఆయుర్వేద కళా సర్గమ్ నందు గోసంవర్ధన పరిశద్ మరియు విశ్వ ఆయుర్వేద పరిశద్ ఆధ్వర్యం లో సామూహిక గోపూజ కార్యక్రమం జరిగినది.పట్టణానికి చెందిన ఇమ్మడి అనంత చక్రవర్తి సౌందర్య దంపతులచే అర్చకులు పూజా



కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ మతంలో గోవుకు ప్రాశస్త్యమైన స్థానం ఉందన్నారు గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పూజాఫలం కలుగుతుందన్నారు.గోపూజతో మానసిక ప్రశాంతతో పాటు పలు శారీరక రుగ్మతలను నయం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,గోవా ఎమ్మెల్యే టీ ఉల్హాస్,డాక్టర్ ఎన్ సి రంగాచార్య,డాక్టర్ సురేష్ జకోటియా,డాక్టర్ నిరంజని జకోటియా,డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర,కనగాల నారాయణ,యశ్వంత్,కోదాడ వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భరత్ కుమార్,నవీన్,యాదా కిరణ్,నాగ అఖిల్,శ్రీకాంత్,సూర్య ఫణి తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన గిరిజన నాయకులు

**బీబీనగర్:** మండలంలోని గుర్రాలదండి గ్రామానికి చెందిన సిపిఎం గిరిజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ తో పాటు 30 మంది గిరిజన నాయకులు రైతు బంధు



సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు లాలూ నాయక్, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పచ్చిమట్ల వంశీగౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**మునుగోడు నవంబర్ 21(మనం న్యూస్)** వ ు ు న ు గో డ ు మండలంలోని పలు గ్రామాలలో కోమటి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి మంగళవారం రోజున వాడవాడ గడప గడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు.



ప్రచారంలో భాగంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. ప్రజలకు ఆర్ గ్యారంటీల స్కీము గురించి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఉచిత బస్సు ప్రయాణం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. కోమటి రాజగోపాల్ రెడ్డి నీ అత్యధిక భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. మరింత అభివృద్ధి జరగాలంటే మునుగోడు గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో. జడ్పిటిసి నార బోయిన స్వరూప రాణి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జాల వెంకటేశ్వర్లు, వరికుప్పల వెంకన్న, తీగల స్వామి, ఉడుత గణేష్, రెడ్డిమల్ల వెంకటేష్,ఉడుత శ్రవణ్, తీగల శంకర్, పలు గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**నాగార్జునసాగర్ నవంబర్21 మనం న్యూస్**
కాంగ్రెస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభ్యర్థి జైవీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నందికొండ మున్సిపాలిటీ9వ వార్డ్ కౌన్సిలర్ ఇర్ల రామకృష్ణ అన్నారు. నాగార్జునసాగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై మంగళవారం నందికొండ మున్సిపాలిటీ 9 వార్డ్ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ , 6వ వార్డ్ కౌన్సిలర్ నాగరాణివిక్రమ్ ఆధ్వర్యంలో నిర్మల, జాని చుక్క సునంద, జానికి రెడ్డి, సువార్త , కారంపొడి శివకుమార్, మైలపల్లి రమణ , చిత్రం శ్యాం,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కుందూరు జైవీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రంగారెడ్డి, శ్రీను నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరంపేటలో బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం



**మర్రిగూడ,(నవంబర్ 20)**మునుగోడు బిఆర్ఎస్ ఎంఎల్ఏ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మంగళవారం రోజు సరంపేట గ్రామంలో గడప గడపకు బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న సరంపేట, లెంకలపల్లి ఎన్నికల ఇంచార్జ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వర్కాల వెంకటేష్ ఎడ్ల మల్లేష్ యాదవ్, సంఘపు గిరి నేత, బచ్చనగోని నర్సి యాదవ్, రావుల శ్రీనివాస్ గౌడ్, మాడుగుల బిక్షం, బుర్ర శేఖర్, నక్క సిరియాల, నక్క కిషోర్, ఎడ్ల లక్ష్మణ్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జంగయ్య గౌడ్



**బీబీనగర్: నవంబర్21, (మనం న్యూస్):** మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సుర్వి జంగయ్య గౌడ్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుంటిమీది అండాలు అశోక్, పార్టీ గ్రామశాఖ అధక్షుడు బుయ్య కిషోర్ గౌడ్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జక్కినగేష్, సుర్వి బసవరాజ్ గౌడ్, జక్కి వెంకటేష్, పబ్బతి యాదగిరి, బండారి కుమార్, జక్కి రాజు, కాశీం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురు చేరిక



**మునుగోడు నవంబర్ 21(మనం న్యూస్).** మునుగోడు మండలంలోని కిష్టపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జజుల నరేష్ గౌడ్, సికెనిమెట్ల మధు, జాజుల వంశీ గౌడ్, మంగళవారం రోజున బిజెపి మేనిఫెస్టో కి ఆకర్షితులై ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో జాయిన్ అయ్యారు వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వేదాంతం గోపీనాథ్, దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సూరిగి నరసింహ గౌడ్, సురిగి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ నుండి బిజెపిలోకి భారీ చేరికలు



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ మరియు BRSనుండి పలువురు నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లమల కృష్ణారెడ్డి గారి గెలుపు ఖాయమని భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం పక్క అని అన్నారు.

# మాడుగులపల్లిలో నల్లమోతు భాస్కరరావు ఎన్నికల ప్రచారం

**మాడుగులపల్లి నవంబర్ 21 (మనం న్యూస్)**
మాడుగులపల్లి మండలంలోని పలు గ్రామాలలో మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు గ్రామాలలో గ్రామస్తులు పూలమాలవేసి ఆరతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. కుక్కడం , గరవారిగూడెం,తోపుచెర్ల, కల్వలపాలెం తదితర గ్రామాలలో ప్రచారం చేయడం జరిగింది. మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కరరావు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే మూడే గంటలు కరెంట్ ఇస్తమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కర్ణాటకలో 20 గంటల కరెంట్ ఇస్తమని నరికారు.. కానీ 3 గంటలే ఇస్తున్నారు. కర్ణాటక నుంచి వచ్చిన డీకే శివకుమార్.. కేసీఆర్



కర్ణాటకలో 5 గంటల కరెంటో ఇస్తున్నామని అంటే.. సన్నాసి కొడుకా 24 గంటలు ఇస్తున్నామని చెప్పిన ఘనత మన కేసీఆర్ దయచేసి అందరూ ఆలోచించాలి. ఇది రైతుల యొక్క జీవన్మరణ సమస్య. ఓట్లు అంటే మమూలు విషయం కాదు. అందుకే చెప్పిన ఓటు మన తల రాత మారుస్తది. ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తది. జాగ్రత్త అని భాస్కర్ రావు అన్నారు. పల్లెల్లో పల్లె దవాఖానాలు, బస్తీల్లో బస్తీ దవాఖానాలు, నియోజకవర్గంలో 100, 200 నిర్మించాం. మన కెసిఆర్ అధికారంలోకి రాగానే నాలుగు మేనిఫెస్టోలను మీ ముందల పెడుతున్నాం రైతుల గాని బడుగు బలహీన వర్గాలకు అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ విద్యా రాజు జిల్లా కోఆప్షన్ మోషన్ అలీ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య స్థానిక సర్పంచి అలుగుబెల్లి గోవిందరెడ్డి మాజీ ఎంపిటిసి పుట్ట పద్మ శర్మ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం



**మనం న్యూస్ నాంపల్లి:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వ్యరేస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. గురువారం నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గాదపాక వేలాద్రి ఆధ్వర్యంలో దాదాపు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆమె సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు . వారికి పార్టీ కండ్వాలను కప్పి మాట్లాడారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక సైదులు, తిరుమలగిరి గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెటి వెంకటయ్య, గాదపాక వెంకటయ్య ,గాదపాక రవి ,వంగూరు శివ , గాదేపాక రమేష్, గదపాక పెద్ద సైదులు, గాదపాక చిన్న సైదులు , గడ్డం గణపతి, జోజి, పెరమల్ల వెంకటయ్య ,గాదపాక శ్రవణ్ కుమార్ ,గాదపాక మనోజ్ , పల్లేటి మహేష్ , ఇరిగి కర్ణాకర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్,బిజెపి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో టిఆర్ఎస్ లో చేరుతున్నారని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం టీపీగౌరరం గ్రామపంచాయతీ లోని 6వ వార్డు భూతం అంజమ్మ సురేష్ ,4వ వార్డు జడిగం అశ్విని మహేష్ , 5వ వార్డు ధార లక్ష్మమ్మ సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము ఈదయ్య , తుంగపాడు నుండి ఆకనమోని శివ నలుగురు పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మాడుపు నర్సింహా రావు , టీపీగౌరారం మాజీ ఎంపీటీసీ , మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, పోచంరెడ్డి వెంకట్ రెడ్డి, బేగరి కిరణ్, వట్టికోటి నరేష్ ,చిలుకూరి దశరథ ,కొమ్ము సైదులు , ఆంజనేయులు, దేవేందర్,మహేష్,కోటేష్ నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నాంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శైలజ శ్యాంసుందర్



**మనం న్యూస్ నాంపల్లి:** ఈరోజు మునుగోడు లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గక్యాంప్ ఆఫీస్ లో నాంపల్లి మండల జడ్పిటిసి ఏవీ రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో నాంపల్లి పట్టణ మాజీ సర్పంచ్ శైలజ శ్యాంసుందర్ జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి జడ్పిటిసి ఎవి రెడ్డి మండల వైస్ ఎంపీపీ పానుగంటి రజని వెంకన్న , మాజీ ఎంపీపీ దండిగా వెంకటయ్య, నాంపల్లి మాజీ వార్డు సభ్యులు దోటి పరమేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి సమక్షంలో రేవెల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్, బీజేపి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జయవీరునికి బ్రాహ్మరథం పడుతున్న ప్రజలు



**హాలియా:** నిడమనూర్ మండలంలోని సోమరి గూడెం గ్రామంలో పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో జయవీరునికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ లికాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ జయవీర్ కుందూరులి గారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే తన ధ్యేయం అని, నాగార్జున సాగర్ నియోజకవర్గాని అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా అని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, రైతులకు గిట్టబాటు దర కల్పిస్తానని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇస్తా అంటున్న ఆరు గ్యారంటీలను అములు చేయడంలో ముందుంటుంది అని తెలియజే శారు. ఆరు గ్యారంటీలల్లో మహాలక్ష్మి, రైతు బరోసా, యువ వికాసం,గృహ జ్యోతి, చేయూత పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తా అని తెలియజేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ రాజీవ్ ఆరోగ్య పథకం ద్వారా 10లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం ఉచితం అని, రైతు బరోసా పథకం ద్వారా కౌలు రైతులకు పెట్టుబడి సహాయంగా 15000/- రూపాయలు అందిస్తుంది. రైతు బరోసా పథకం ద్వారా పండించిన వరి పంటకు క్వింటాల్ కి బోనస్ గా 500/- రూపాయలు అధికంగా ఇస్తుంది. భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ప్రతి ఏడాది 12000/- రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుంది అని అన్నారు.

# మచ్చ తెస్తున్న కుల సంఘాలు



**మర్రిగూడ,(నవంబర్ 21)** మండల కేంద్రం లో మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నాగిల్ల మారయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహి ంచి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మాల కులస్తులకు అన్యాయం జరుగుతు ందని, ముఖ్యంగా మాలలను ఓట్లు వేయడా నికి మాత్రమే వినియోగించుకుం టున్నారు సీట్లు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తు న్నారని అన్నారు. రిజర్వేషన్స్ స్థానాలలో కూడా పెత్తందారులు కలగజేసు కుని మాలల ను చిన్నచూపు చూడడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మాలలకు 2,50,000 ఓట్లు ఉన్నా, అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో 21000 ఓట్లు ఉన్నా మునుగోడు నియోజకవర్గంలో పదివేల ఓట్లు ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తూ విద్యావం తులు, మేధావులు అయినటువంటి వ్యక్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తు న్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో తెలం గాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, ఇండిపె ండెంట్ అభ్యర్థి కోర యాదయ్య, మరో అభ్యర్థి విపిఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నూనె సురేష్, శ్రీకాంత్, మహిపాల్, ఈద అభి సందేశ్, వంపు చరణ్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే 60 కుటుంబాలు వలసలు



**త్రిపురారం నవంబర్ 21మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రానికి చెందిన 60 కుటుంబాలను గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లిబిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్, ఎమ్మెల్సీ కోటి రెడ్డి,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్‌లి సమక్షంలో పార్టీ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, రామచంద్రనాయక్ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నాగార్జున్ సాగర్ బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌ను అత్యధిక మెజార్టీ తోటి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీపీ భగవాన్ నాయక్,మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి,సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, సైదులు,గ్రామశాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్,బైరం కృష్ణ, బాతు నాగయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ఆశీర్వదించండి... సేవకుడిగా పనిచేస్తా.

**కోదాడ, నవంబర్ 21(మనం న్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే సబ్బండ కులాల అభివృద్ధి సంక్షేమం జరిగిందని కోదాడ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి కోదాడ నియోజకవర్గం లో ప్రచార పర్వం తారాస్థాయికి చేరుకుంది. ప్రత్యర్థుల కు అందనంతగా బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ దూసుకుపోతున్నారు. స్థానిక గుడుగుండ్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డెర కుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకు చెప్పిన హామీలు మొత్తం నెరవేర్చామని అన్నారు. కారు గుర్తుకు వేసిన ఓటు



కోదాడలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చింది అని అన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవదని అన్నారు. అనంతరం కుల పెద్దలందరూ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వడ్డెర కులానికి చెందినవారు టిడిపి నాయకులు చింతల కొండలు, చల్లా వెంకటనారాయణ ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్. వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తుల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ మైనార్టీ నాయకులు నయీమ్, కౌన్సిలర్ లు ఒంటిపులి రమా శ్రీనివాస్, చింతల నాగేశ్వరరావు, కుల సంఘ పెద్దలు చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య, అలకుంట్ల నరసింహ, రాపాణి శ్రీను, వేముల వెంకన్న, తురక పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు

**-కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ స్కీంలు అమలు**

**-మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**

**-జమ్మూ కాశ్మీర్ పిసిసి అధ్యక్షుడు వికార్ రసూల్ వాని**

**నల్లగొండ, నవంబర్ 21 (మనం న్యూస్):** గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలతో పాటు ఇతర వర్గాలకు చేసిన వాగ్దానాలన్నీ విస్మరించిందని జమ్మూ కాశ్మీర్ పిసిసి అధ్యక్షుడు వికార్ రాసుల్ వాని అన్నారు. బుధవారం నల్గొండలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ..రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాయని అన్నారు. దీంతో పార్లమెంట్లో ఏ బిల్లు పెట్టిన బీఆర్ఎస్ మద్దతిస్తుందని ఆరోపించారు. మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలో 57 మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాలలు, పారా మెడికల్ కళాశాలలతో పాటు ఇంకా ఎన్నో కళాశాలలో మూతపడ్డాయని అన్నారు. దీంతో విద్యా వ్యవస్థ కుంటపడుతుందని తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఇంతవరకు ఎలాంటి పోస్టులు భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగింది తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమ కోసం పాటుపడే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నల్గొండ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ ఏ ఏ ఖాన్, మహబూబ్ అలీ, కౌన్సిలర్లు ఇంతియాజ్, అమీర్, వసహత్ అలీ బాబా, ఖలీల్ ,ఖాయంబేగ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు ఎంఏ అజీజ్, ఇంతియాజ్ అలీ, షేక్ మోయిన్, షఫీ నవాజ్ ఖాన్, షరీఫ్, మోయిజ్ ,మహమ్మద్ జమాల్ , మహమ్ మోయిన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మునిసిపాలిటీలో 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి

## మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డి



**నాగార్జునసాగర్ నవంబర్21 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీలో తెలంగాణ ఏర్పడిన తర్వాత150 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణ అనూష శరత్ రెడ్డిఅన్నారు మంగళవారం తన నివాస గృహములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాగార్జునసాగర్ను ఎవరూ పట్టించుకోలేదు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో నాగార్జునసాగర్ ను నందికొండ మునిసిపాలిటీగా ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో నూతన లాంచ్ స్టేషన్, హిల్ కాలనీలో ఆధునిక సౌకర్యాలతో 100 పడక ఆసుపత్రి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బీసీ గురుకుల డిగ్రీ కళాశాల, విద్యుత్ సబ్స్టేషన్, వెజ్, నాన్ వెజ్ మార్కెట్, పైలాన్ కాలనీలో బస్టాండ్ ఆధునికరణ, బుద్ధవనం, సిసి రోడ్లు తదితర పథకాల అభివృద్ధికి 150 కోట్ల రూపాయల ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర నాయకులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల సాగర్ ప్రజల సొంతింటి కలను 58,59 జీవో ద్వారా ఎవరి ఇల్లు వారికి సొంతం చేయడం జరిగింది అని అన్నారు..

## హస్తం పేద ప్రజల నేస్తం: బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, నవంబర్ 21 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షంగా ఉంటుందని హస్తం పేద ప్రజల నేస్తమని ఒక్క అవకాశం ఇవ్వండి మూట కొండూరును అభివృద్ధి చేసి చూపిస్తా అని బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మూట కొండూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మోటకొండూరు మండల కేంద్రంలో జన ప్రభంజనంతో కొనసాగింది. స్వచ్ఛందంగా తరలి వచ్చిన ప్రజలు ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి బస్టాండ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ కెసిఆర్ తన మాయ మాటలతో ప్రజలను నమ్మించి నమ్మకద్రోహం చేశారని, దళితులందరికీ దళిత బంధు కింద పది లక్షల రూపాయలు ఇచ్చి దళితులందరినీ లక్షాధికారులను చేస్తానని ప్రకటించాడని కెసిఆర్ రమ్మనగానే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లానని వెళ్లిన తర్వాత అర్థమైందని ఎన్నికలు అయిపోతే ఎవరిని పట్టించుకోడని ప్రజలు కూడా ఈ ఎన్నికల్లో కేసీఆర్ ను పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీర్ల ఐలయ్య ను గెలిపించుకోవాలని గెలిపించుకొని ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే కాక ముందుకు ఎలాంటి ఆస్తులు లేకుండా ఉండేదని అద్దె ఇంట్లో నివాసముండే ఎమ్మెల్యే నేడు కోట్లకు పరిగెత్తిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు, మోటకొండూరు మండల కేంద్రం, ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ రమేష్, కో అప్షన్ సభ్యుడు, గాదె రాజీ రెడ్డి, కొలనుపాక గ్రామ యువకులు, బెడ్ బుడిగా జంగల కాలనీలోని పలు కుటుంబాలు, కాలనీ పెద్దలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య. సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు.

## పైళ్ల శేఖర్ రెడ్డితోనే భువనగిరి అభివృద్ధి సాధ్యం :పైళ్ల కూతురు మాన్విత రెడ్డి



**బీబీనగర్: నవంబర్21, (మనం న్యూస్) :** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితోనే భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని పైళ్ల కూతురు మాన్విత రెడ్డి అన్నారు. తండ్రి గెలుపుకై మండలంలోని గుర్రాల దండి, నీలతండా, జంపల్లి, పెద్దపలుగుతండా, రామునిగుండ్లతండా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, తన తండ్రి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పిట్టల శ్యామల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు లాలూ నాయక్, శ్రీనివాస్ నాయక్, బుచ్చాలు, ఉపసర్పంచులు వంగూరి శ్రీనివాస్, బానోతు బిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం



**త్రిపురారంనవంబర్21మనం న్యూస్:** త్రిపురారం మండలం అంజనపల్లి లోని 277, 278 బూత్ లలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచి అవిరెండ్ల వీరయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి నాగార్జునసాగర్ అభ్యర్థి జై వీరారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్జిఓ భవన్లో ఓటరు అవగాహన సదస్సు



**నల్గొండ ఽనవంబర్ 21 (మనం న్యూస్)** నల్లగొండ జిల్లా టిఎన్జీవోస్ భవన్ లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓటరు అవగాహన సదస్సును మరియు ఉద్యోగులంతా ఎలక్షన్ డ్యూటీ లో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా అధికారులు ఉద్యోగులందరికీ అన్ని సదుపాయాలు కలగచేయాలని కోరడం జరిగింది ఇట్టి జిల్లా కార్యవర్గ సమావేశానికి గౌరవనీయులు శ్రీ మారం జగదీశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శ్రీ కస్తూరి వెంకట్ రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీ కొండల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సిహెచ్ నరసింహ చారి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ శ్రీమతి వెల్లంకి మాధవి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీ నాగిళ్ల మురళి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎం శ్రవణ్ కుమార్ జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్ జిల్లా సహాధ్యక్షులు కే దయాకర్ రావు జిల్లా కోశాధికారి మేడి జయరాం 34 డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు 11 యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు సమస్త కార్యవర్గం అంగనవాడి టీచర్స్ అసోసియేషన్ ఆశా కార్యకర్తల అసోసియేషన్ జిల్లా డ్రైవర్ల అసోసియేషన్ నాలుగో తరగతి ఎంప్లాయిస్ అసోసియేషన్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మొదటి వారు పాల్గొని ఉద్యోగస్తుల సమస్యలతో పాటు ఎన్నికల అవగాహన ఓటర్లు ఎక్కువగా ఎన్నికలలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టాలని టీఎన్జీవోస్ యూనియన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ గారిని మరియు రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీ కస్తూరి వెంకట్ గారిని రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించి ఉద్యోగ సమస్యలపై పరిష్కారహితంగా పోరాటం జరపాలని విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్... కాంగ్రెస్‌లో పెరుగుతున్న జోష్...

**వలిగొండ, నవంబర్ 21 (మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. భువనగిరి ఎంపీపీ, గూడూరు సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరి 24 గంటలు కూడా గడవకముందే బిఆర్ఎస్ కు ఎదురుదెబ్బ తగిలింది. పోచంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీపీలు బడుగు దానయ్య, కొమురెల్లి నరసింహారెడ్డి, దేశ్ముఖ మాజీ సర్పంచ్ ముత్యాల బాల్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సిద్ధగోని రంగయ్య గౌడ్, మంగళవారం కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అదేవిధంగా ఇదే మండలంలోని ఇంద్రియాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దొడ్డి అలివేలు అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆమెతోపాటు మరో 40 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భువనగిరి పట్టణంలోని 33వ వార్డులో బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన ముఖ్యమంత్రి చేశారని, దేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలే భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక వార్డు కౌన్సిలర్ అవంచిక క్రాంతి కుమార్, భాష బోయిన రాజేష్, ఎన్నారై బి ఆర్ఎస్ నాయకులు కొలను ప్రవీణ్ రెడ్డి, భువనగిరి పిఎసిఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, కుతాడి సురేష్, కోళ్ల గంగాధర్, కుకాదుగు కృష్ణ, వళ్ళపూ విజయ్, రాజు, చందుపట్ల సుజిత్, పల్లపు రాజు, పల్లపు మహేష్, పల్లపు కుమార్, దండబోన బాలరాజ్, దోశపాటి హరీష్, స్థానిక వార్డు నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఎన్నికల ప్రచారం



**యాదగిరిగుట్ట,నవంబర్ 21 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జోరుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కొత్త గుండ్లపల్లి, పాత గుండ్లపల్లి బీసీ కాలనీ శ్రీరామ్ నగర్ యాదగిరి పల్లి ప్రశాంత్ నగర్ గాంధీనగర్ యాదవ నగర్ పాత గుట్టలో కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షం సిపిఐ, తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి 10 సంవత్సరాలు అధికారం ఇచ్చారని ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి,గుండు జ్యోతి, గుండ్లపల్లి భరత్, కలకుంట్ల శేఖర్,బంధారపు బిక్షపతి,, కాటబత్తిని ఆంజనేయులు, సలీం, హరిశంకర్, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్, సలీం, గుండ్లపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాలబావిలో గోలి సైదులు ప్రచారం



**నల్గొండ -నవంబర్ 21( మనం న్యూస్)** నల్లగొండ నియోజక వర్గం స్వతంత్ర అభ్యర్థి గోలి సైదులు ప్రచారంలో భాగంగా అర్జాల బావి వద్ద కొనుగోలు కేంద్రంలో రైతులను ఓట్లు అడుగుతున్న సందర్భంలో అక్కడ ఉన్నటువంటి విషయాలు తెలుసుకుంటు సందర్భంలో ఒక బస్తకి ఒక కేజీ అదనంగా కాంట వేయడం జరుగుతుంది అనే విషయం రైతులు తెలియపరచడం జరిగినది ఈ సందర్భంగా నిర్వాహకులని అడిగి తెలుసుకోగా కాంటవేటి కింద ఒక కేజీ బస్తా తూకం కింద తీస్తున్నాము కనుక 41 కేజీలు తూకం వేస్తున్నాము అని చెప్పడం జరిగినది, ఒక బస్తా దాదాపు అరకిలో ఉండగా రైతుల దగ్గర కేజీ లెక్క ప్రకారం తీసుకుంటున్నట్టు వాళ్ళ సమాచారం చెప్పడం జరిగినది, నిర్వాహకులు ఒక లారీకి 600 నుండి 800 వరకు బస్తాలు ఎత్తుతున్నాము అని చెప్పడం జరిగినది దాదాపు 250 లారీలు ధాన్యం మిల్లులకు ఏత్తినము అని చెప్పినారు, ఏ విధంగా చూసినా వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి రైతులకు ఈ ఒక్క కొనుగోలు కేంద్రంలో చిన్న చిన్న విధానం పై పెద్ద ఎత్తున అన్యాయం జరిగిందనే విషయాన్ని గమనించవచ్చు, కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం వారు గోనెసంచెలు ఉచితంగా సప్లై చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం ఒక కేజీ నుండి రెండు కేజీల వరకు బస్త తూకం గాని హమాలీల చార్జీలు అని రైతులకు మాత్రం పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని విషయాన్ని గమనించి ఇకపై ఇలాంటి విషయాలలో రైతులకు అన్యాయం జరగకుండా చూస్తానని చెబుతూ గ్యాస్ స్టవ్ గుర్తుకి ఓటు వేసి స్వతంత్ర అభ్యర్థిని నన్ను గెలిపించాలని కోరడం జరిగినది.

# మాజీ కౌన్సిలర్‌కు పైళ్ల డబ్బుల ఎర...

### - కుట్రను బయటపెట్టిన పోలిశెట్టి అనిల్...
### - ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి కాంగ్రెస్ షాక్...

**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 21 (మనం న్యూస్):** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి కాంగ్రెస్ ఊహించని షాక్ ఇచ్చింది. భువనగిరిలోని అర్బన్ కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో హస్తం పార్టీలో చేరారు. కాగా తిరిగి తనను బీఆర్ఎస్ లోకి రావలసిందిగా గత వారం రోజులుగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పదేపదే ఫోన్ ద్వారా ఒత్తిడి చేస్తున్నారని మంగళవారం సాయంత్రం అనిల్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పార్టీలోకి వస్తే రూ.30 లక్షలు ఇస్తానని ఆఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. తొలుత రూ.5 లక్షలు అడ్వాన్స్ గా ఇస్తున్నట్లు, మిగిలిన రూ.25 లక్షలు తర్వాత ఇవ్వనున్నట్లు చెప్పి మంగళవారం ఎమ్మెల్యే తనకు రూ.5 లక్షలు పంపారని కుట్రను బట్టబయలు చేశారు. డబ్బులు తీసుకొని మీడియా సమావేశం ఏర్పాటుచేసి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వ్యతిరేకంగా ఆరోపణలు చేయవలసిందిగా కూడా సూచించారని అనిల్ అన్నారు. మనసు చంపుకొని అలా డబ్బులకు పార్టీ మారే విషయం తనకు నచ్చలేదన్నారు. ఇలా ఎమ్మెల్యే ప్రలోభాలకు గురిచేస్తే ఎలాగని ప్రశ్నించారు. ఈ విషయమై పోలీసులకు, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయనట్లు తెలిపారు.



అడ్వాన్స్ గా పంపిన నోట్ల కట్టాలని మీడియా సమావేశంలో ప్రదర్శించారు. ఆయన పైళ్ల శేఖర్ రెడ్డి కాదని పైసల శేఖర్ రెడ్డి అని పోలిశెట్టి అనిల్ ఈ సందర్భంగా విమర్శించారు. భువనగిరి రాజకీయాల్లో ప్రస్తుతం ఈ వ్యవహారం వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తుంది. ఇలా ఎమ్మెల్యే ప్రత్యర్థులను ప్రలోభ పెట్టి కొనుగోళ్లపై దృష్టి పెట్టడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

## రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం..!



**మిర్యాలగూడ నవంబర్ 21 (మనం న్యూస్) :** గడచిన పదేళ్లలో సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండలం కుక్కడం, చింతగూడెం, గంద్రవానిగూడెం, ఇసకబావిగూడెం, తోపుచర్ల, భీమనపల్లి, పుచ్చకాయల గూడెం ఇతర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, బాబయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులున్నారు.

## కనీస సౌకర్యాలు లేక నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు..



**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** లంద గుట్ట యాదవ సంఘం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థి కుమార్తె కీర్తి రెడ్డి, మరియు బర్రె జహంగీర్ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు కీర్తి రెడ్డితో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని గతంలో నేటి ప్రజా ప్రతినిధులు మా సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి నేటి వరకు కూడా ఇక్కడ ముఖం చాటెసారని అన్నారు. మేము ముఖ్యంగా డ్రైనేజీలు లేక, వర్షం కారణంగా మా ఇళ్లలోకి నీరు వచ్చి నానా ఇబ్బందులు పడుచున్నామని అక్కడి ప్రజలు పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్న కీర్తి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాలనీ సమస్యలను పరిష్కరిస్తామని, స్ట్రీట్ దీపాలు, డ్రైనేజీలు, గుట్ట నుండీ వచ్చు వర్షం నాలా ఏర్పాటుకు అన్ని రకాలుగా తోడుగా ఉంటామని అన్నారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు పరుస్తుంది అని మహాలక్ష్మి పథకం కింద ప్రతి అడపడుచుకు రూ. 2500లు, గ్యాస్ కేవలం రూ. 500లకే, ఆర్టీసీ బస్ లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం, రైతుల 2.00 లక్షల రుణ మాఫీ ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల కింద 5.00 లక్షలు వృద్ధులు, వితంతువులకు 4000 పింఛన్లు మొదలైన వాటిని అమలు పరుస్తారని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడారి మల్లేష్ యాదవ్, రాసాల వీరేశం, కడారి ఐలయ్య, నక్కల ఆదినారాయణ యాదవ్, కడారి నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ప్రాంత ప్రజలకు మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి...

### - రానున్న ఎన్నికల్లో దొరల అహంకారానికి ప్రజలే బుద్ధి చెప్తారు...
### -బీఆర్ఎస్ నాయకులు భాష మార్చుకోకపోతే మరో ఉద్యమాన్ని చేపడతాం...
### - మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, నవంబర్ 21 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి నియోజకవర్గం లోని వలిగొండ మండలంలో బీఆర్ఎస్ పార్టీ రోడ్ షోలో మంత్రి కేటీఆర్ విద్యార్థుల పట్ల సహనం కోల్పోయి అనుచితంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ముందే ఓటమిని తెలిసి కాంగ్రెస్ నాయకుల పైన మాటలతో దాడులకు తెగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏమి ఇచ్చిందని పదేపదే అంటున్నా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందే కాంగ్రెస్ అని, తెలంగాణ రాకపోతే కెసిఆర్, కేటీఆర్ ఎక్కడ ఉండేవారని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు రాదని అబద్ధాల ప్రచారాన్ని ప్రజలకు చెప్తున్నారని నీవు ఇచ్చే కరెంటు వస్తుందంటే కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ వేసిన విద్యుత్తు లైను లేకుంటే నీవిచ్చే కరెంట్ ఎక్కడ పంపిణీ జరిగేదని అన్నారు. వలిగొండ రోడ్ షోలో



కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలకు భువనగిరి ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల భువనగిరి నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవం కోసం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్ళిన స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో ప్రజలు చేరుతున్నారని, రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. డబ్బులు పదవులు ఆశలు పెట్టి కాంగ్రెస్ నాయకులను కొనుగోలు చేస్తున్నారని మా నాయకుడైన పోలిశెట్టి అనిల్ కుమార్ ను 5 లక్షల రూపాయలు ఇచ్చి కొనుగోలు ప్రయత్నం చేసి బీఆర్ఎస్ నాయకులు విఫలం చెందారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు ఖర్చు చేసైనా గెలవాలని చూస్తుందని, వారు ఇచ్చే డబ్బులు ప్రజలు తీసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ మోడల్ అంటే కాలేశ్వరం ప్రాజెక్టు పిల్లర్స్ కుంగిపోవడమేనా అన్నారు.స్థానిక నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి ప్రజలను ఆరేతురే గాడిద కొడుకులారా భాష మాట్లాడుతున్నాడని భాష మార్చుకోకుంటే తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ప్రజలలో తిరుగుబాటు ప్రారంభమైందని ఎన్నికల్లో బీఆర్ఎస్ కొట్టుకపోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గం పరిశీలకులు నాగేశ్వరరావు, లక్షద్వీప్ పిసిసి ప్రెసిడెంట్ సయ్యద్, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్, సిపిఐ నాయకులు గోదా శ్రీరాములు, ఏశాల అశోక్, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, ఎండి అతహర్, బిస్కుంటల సత్యనారాయణ, కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్, సల్లావుద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, తాహేర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**హుజూర్ నగర్,నవంబర్21,మనంన్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీనగర్ కాలనీ లోని 222 బూత్ లో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా మరియు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డ్ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేస్తామనన్నారు. కావున 30వ తారీకు జరగనున్న ఎలక్షన్ లో ఒకటో నెంబర్ అభ్యర్థి అయిన ఉత్తమ రెడ్డి కి ఓటు వేయగలరని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాగుల మీరా,వల్లపుడాస్ వెంకటేశ్వర్లు ,దార బాబు రావు ,అంజి ,శ్రీను తదితరులు పాల్గొన్నారు. 229వ బూతుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కెప్టెన్ నల్లమద ఉత్తంకుమార్ రెడ్డి గారి గెలుపు కొరకు బూత్ అధ్యక్షులు కోలపూడి యోహాన్ బూత్ సభ్యులు తో కలిసి వందమందికి పైగా మహిళలు పెద్దలు యువకులు పాల్గొని కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పాంప్లెట్స్ ను ప్రతి ఓటర్ కి వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. 229 వ బూత్ అధ్యక్షులు కోలపూడి యోహాన్ మామిడి అశోక్ దుగ్గి సైదులు సివినేని అబ్రహం కాంతయ్య ఎల్ సైదులు కే ప్రవీణ్ కే విక్రం ఎం నవీన్ కే సుధీర్ నిఖిల్, లిహుజూర్నగర్ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను ప్రతి ఓటర్ కు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే. ముఖ్యంగా మహిళలకు18 సంవత్సరాల నిండిన యువతులకు స్కూటీలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ???? అలాగే పింఛన్లు 4000 రూపాయలు, ప్రతి మహిళ కు బ్యాంకు ఖాతాలో నెలకు 2500 రూపాయలు జమ చేయడం జరుగుతుందని, మరియు 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ చార్జీలు ఉచితమని,రైతుకు రైతు కూలీలకు భీమా సౌకర్యాలు,యువ వికాసం ద్వారా చదువుకుని విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రతి మండలంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎండి అజీజ్ పాషా మాట్లాడారు ఉత్తమ్ గారిని ప్రజలందరూ దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ అబ్దుల్ మజీద్, చక్రాల సురేష్,ఎండి రఫ్ బాబా, లినాగమణి,పద్మ,స్వాతి,ఈశ్వరి,ఎస్కే మోహిన్, ఎస్ కే భాష,త్రివేణి,కృష్ణవేణి,కాశమ్మ, లక్ష్మి,జరీనా,కరీమా,ధనలక్ష్మి, మాణిక్యమ్మ తదితరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహం గుర్తుతో రఘు గెలుపు ఖాయం



గ ర డ ే ప ల్లి , **నవంబర్21,మనంన్యూస్:** ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామస్తుల ఆహ్వానం మేరకు పర్యటన చేసినారు. ప్రజలంతా మద్దతు తెలిపి సింహం గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి నాయకుడిని ప్రజా సేవకున్ని నియోజవర్గంలో ఇంతవరకు చూడలేదని అన్నారు. మహిళలు కూడా తమ మద్దతు సింహం గుర్తుకేనని అన్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతు నియోజకవర్గంలో గడిచిన కాలంలో అనేక సేవలతో ప్రజలు మన్నలను పొందానని, తనలాంటి మంచి ప్రజా సేవకున్ని కోల్పోతే నియోజకవర్గం జన్మలో కూడా బాగుపడదని అన్నారు. తాను ప్రజా సేవలు చేస్తుంటే కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల నాయకులు అధికార వ్యామోహంతో, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ధనార్జన ధ్యేయంగా పనిచేస్తూ అవినీతి అహంకార పాలనకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,ఎఐఎఫ్బి పార్టీ సింహం గుర్తు కార్యకర్తలు, రఘున్న అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశీర్వాదం తీసుకుంటూ, బిఆర్ఎస్ కు ఓట్లు వెయ్యాలని ఇంటింటి ప్రచారం



**మర్రిగూడ, (నవంబర్ 21)మనం న్యూస్:** మునుగోడు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గన విజయం సాధించాలని ఆశిస్తూ, బిఆర్ఎస్ యువ నాయకులు కుక్కల మహేందర్ తనదైన స్టైల్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి చేసే నాయకుడు కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిని చెయ్యాలని అభ్యర్థించాడు. ఉప ఎన్నికల్లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు 116 మెట్లను మోకాళ్ళతో నడిచి ప్రత్యేక పూజలు చేసి తన అభిమానాన్ని చాటుకున్న మహేందర్, ఈ సారి వృద్ధుల ఆశీర్వాదం తీసుకుంటూ, ఓట్లు వెయ్యాలని ఓటర్లను ప్రార్ధించాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలి

## -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



**హుజూర్ నగర్,నవంబర్21,మనంన్యూస్:** రాష్ట్రంలో జరిగే శాసనసభ ఎన్నికలు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి భవితవ్యానికి నాంది పలుకుతాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ, ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్కుమార్రెడ్డి ఎన్నికలలో అధిక మెజార్టీతో గెలిచి ముఖ్యమంత్రి అభ్యర్థిగా మారుతా రనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉత్తమ్ పనిచేసిన కాలంలోనే నియోజకవర్గం వ్యాప్తంగా పేదవాళ్లకు ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు కృషి చేశారన్నారు. హుజూర్నగర్లో రామస్వామిగట్టు వద్ద 20000 గృహాలను నిర్మించేందుకు పెద్ద ప్రాజెక్టు చేపట్టారన్నారు. 70, 80శాతం పూర్తైన గృహ సముదాయాలను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయడంలో విఫలమైంద న్నారు. ఆగృహ సముదాయాలను మురికి కూపాలుగా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమ న్నారు. 40 లక్షల ఇండ్లను గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉత్తమ్ నిర్మించి పేదలకు అందచేశారన్నారు. నిబద్ధతతో రాజకీయాలలో ఉంటూ అధికారంలో ఉన్న లేకున్నా రాజకీయాలకు అతీతంగా ఒక ప్రజా ప్రతినిధిగా అన్ని పార్టీలతో సమదృష్టితో వ్యవహరించేవారన్నారు. ఆ వ్యక్తిత్వం నేడు అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు తోడ్పడుతుందని దానికి మిత్రపక్షమైనం సాకారం అందిస్తుండన్నారు. లౌకిక ప్రజాస్వా మ్య, సామ్యవాద శక్తులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం ద్వారా ఈ దేశంలో మతరాజకీయాలకు స్వస్తి పలికేందుకు నాంది అవుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్సభ్యులుయలావుల తాములు, జిల్లా కార్యవర్ధన సభ్యులు కంబాల శ్రీనివాస్ పాలకూరి బాబు, జీవరం మల్లీశ్వర్, ఉదాల నారాయణ రెడ్డి చూళిపాళ ధనుంజయ నాయుడు. పోత్త వెంకటేశ్వరు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి శవ రాజకీయాలు చేస్తుండు..!



**మిర్యాలగూడ నవంబర్ 21 (మనం న్యూస్) :** కాంగ్రెస్ అభ్యర్థి సేవ ముసుగులో శవ రాజకీయాలు చేస్తున్నాడని సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రవీందర్ నగర్, హనుమాన్ పేట, శాంతినగర్, కృష్ణ కాలనీ, ప్రకాష్ నగర్, గణేష్ నగర్, సీతారాంపురం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సిపీఎం మద్దతు తో కౌన్సిలర్ గా గెలిచి ఆ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టని కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏం చేస్తాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి నాడు నేను చేసిన అభివృద్ధినే తాము చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బు, మద్యం ప్రలోభాలతో ఓటర్లకు ఎర వేస్తు న్నారని ఆరోపించారు. అదే విధంగా సీపీఎం కు మద్దతు ఇస్తున్నట్లు బీఎస్పీ నేతలు ప్రకటించారు. ఈ కార్య క్రమంలో సీపీఎం నేతలు డబ్బికార్ మల్లేష్, తదితరులున్నారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 21 (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ బీ.ఆర్.ఎస్ నాయకులు కోరే కనకయ్య, కోరే యాదయ్య, కోరే సత్తయ్య, కందారపు వీర స్వామి, మజ్జిగ నరసయ్య, మజ్జిగ శ్రీనివాస్, పెద్దింటి అంజిరెడ్డి, బండారు కనకయ్య, బొక్క మధులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశ్, నాయకులు ఎద్దు వెంకన్న, పైళ్ల దామోదర్ రెడ్డి, వరికుప్పల శేఖర్, జెట్ట సురేందర్, కోరే పాండు, కానుగంటి శ్రీశైలం, బండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# హామాలి కార్మికులకు అండగా ఉంటా

## - కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్,నవంబర్21,మనంన్యూస్:** హుజూర్నగర్ కాంగ్రెస్ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు హుజూర్నగర్ లోని మిర్యాలగూడ రోడ్డులో స్టేట్ వేర్హౌసింగ్ కార్పొరేషన్ ఐఎన్టీయూసీ అనుబంధ హమాలీలు, పారుబాయిల్డ్ రైస్ మిల్లు డ్రైవర్స్, సివిల్ సప్లై హమాలీలను, కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది, ఈ సందర్భంగా వారు, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను హుజూర్నగర్ లో కార్మికులు పేదల కోసం ఇల్లు ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేసినా బిఆర్ఎస్ ప్రభుత్వం అవి పేదలకు పంచకుండా, వారిని దౌర్జన్యంగా ఇబ్బందులు, పెట్టినారని పేదలకు వచ్చే రోజుల్లో అందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి అందిస్తానని తెలిపినారు, ఈ సందర్భంగా సిఐటియు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకం కోటేశ్వరరావు ఐఎన్టీయూసీ లో చేరినారు, కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తన్నీరు మల్లికార్జున రావు మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, డీసీఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ముకు ఎంపీపీ గూడెంపు శ్రీనివాస్, చింతకాయల రాము,బు, యాదగిరి ల్గొన్నారు,

# బీఆర్ఎస్‌లో చేరికల జోష్:

## గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట,నవంబర్ 21 (మనం న్యూస్ )**ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ, యాదగిరిగుట్టలో కేటీఆర్ రోడ్ షో తో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల ప్రవాహం పెరిగిందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలోని గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ రోడ్ షో తో నియోజకవర్గంలోని యూత్ బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరిగిందని అన్నారు. గొంగిడి సునీత గతంలో కంటే ఎక్కువ ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యురాలు కాబట్టి స్వప్న, బిట్టుపల్లి మహేందర్, మోహన్ రెడ్డి,ఆరె బాబు పంతుల దయాకర్ పంతుల రాములు, గుర్రాల పద్మ నగేష్ గంధ మల్ల గణేష్, గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షులు దంతూరి మచ్చందర్ గౌడ్, చిట్టి మల్ల మహేందర్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి అడ్డపు బాబు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజపేట కుర్రారం గ్రామం గౌడ సంఘం సభ్యులు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు, చెప్పరి చెట్ల తండా నుండి 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు, యాదగిరిగుట్ట నుండి భువనగిరి కి నడిపే ఆటో కార్మికులు 100 మంది బీ ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలన్నారు.

# చేతి గుర్తుకు ఓటు వేసి బీర్లను అధిక మెజార్టీతో గెలిపించండి

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 21 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఏం మండల పరిధిలో గల పల్లెపాడు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం సిపిఐ పార్టీ బలపరిచిన ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని ఇంటింటికి తిరిగి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగిరి యాదగిరి, ఎండి యూసుఫ్, హరిచంద్ర, సర్పంచి సుబ్బిరి వెంకన్న, మాజీ సర్పంచ్ సుగూరి హరిబాబు, సుబ్బారు వెంకన్న, దాసరి ఎలేందర్, వెంకటేష్, రమేష్, కృష్ణమూర్తి, రామచంద్ర, వెంకటేష్, యాదగిరి, జీడి ముత్తయ్య, పందుల శీను, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్, హరిబాబు, స్వామి నగేష్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.